10354?

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు-దక్కన్. REGISTERED No. M. 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర పుష్య బ॥ ౧౧ బుధవారము (౧౭ జనవరి ౧౯౨౮) } సంచిక ౬౯

అస్పృశ్యత

మనుస్మృతి దశమాధ్యాయము

శ్లో॥ బ్రాహ్మణః క్షత్రియో వైశ్య స్త్రయో వర్ణా ద్విజాతయః । చతుర్థ ఏకజాతిస్తు శూద్రో నాస్తి తు పంచమః ॥౪॥

బ్రాహ్మణ [illegible] ఉపనయన సంస్కారముగలవారు గావున ద్విజాతులు. శూద్రుడైతే నొక్కజన్మముగలవాడే. ఈ నాలుగే వర్ణము లయినవి [illegible] నేది యుండగాదు గావున వర్ణముల వ్యవస్థ వ్యవహారోపయోగార్థము. ॥౪॥

శ్లో॥ శూద్రాదాయోగవః క్షత్తా చండాలశ్చాధమో నృణాం । వైశ్యరాజన్యవిప్రాసు జాయంతే వర్ణసంకరాః ॥౧౨॥

శూద్రునివలన క్రమముగా వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ స్త్రీలయందు పుట్టినవాళ్లు, ఆయోగవుడు, క్షత్త, మనుష్యులలో నధముడగు చండాలుడును వర్ణ సాంకర్యమును జేసెడివాళ్లగుచున్నారు.

పరాశరస్మృతి—షష్ఠాధ్యాయము

శ్లో॥ చండాల దర్శనే సద్య ఆదిత్య మవలోకయేత్ । చండాల స్పర్శనే చైవ సచేల స్నాన మాచరేత్ ॥౨౪॥

చండాలుని చూచిన క్షణమునకే సూర్యుని జూచునది, మాలవాని తాకిన బట్టలతో స్నానము చేయవలయును.

శ్లో॥ చండాల భాండ సంస్పృష్టం పీత్వా కూపగతం జలమ్ । గోమూత్ర యావకాహార స్త్రిరాత్రా చ్ఛుద్ధిమాప్నుయాత్ ॥౨౬॥

మాలవాండ్రు కుండలనుంచిన నూతినీరు త్రాగినవాడు మూడుదినములు గోమూత్రమును యవలకిచ్చి యను భుజించుటచే శుద్ధుడగును.

మనుస్మృతి పై శ్లోకమువల్ల నాలుగు వర్ణములు తప్ప అయిదవ వర్ణము లేదనియు, ఆనాలుగు వర్ణములైనను వ్యవహారోపయోగార్థము యేర్పడినవనియు తెలియుచున్నది. ఇక ఎటుల పంచము లేర్పడిరి? మరియొక శ్లోకమువల్ల బ్రాహ్మణ స్త్రీలయందు శూద్రునకు బుట్టినవాళ్లు చండాలులని తెలియుచున్నది. ఈ విషయము యథార్థమైనదేనా? ౧ కోటి ౫౦ లక్షల నామధారక బ్రాహ్మణులు మాత్రమే ప్రస్తుతము వున్నారు. యిందులో, మనుధర్మముల ప్రకారము ఆచరించువారు యెందరున్నారో అందరికి తెలిసినవిషయమే. సరియైన బ్రాహ్మణులు వ్రేళ్లమీద లెక్కించుటకు కూడా దొరకరు. మాల, మాదిగ క్రైస్తవు లందరు కలసి ౬ కోట్ల మంది యున్నారు. మనుధర్మముల ప్రకారము వీరందరు చండాలు లేనా? బ్రాహ్మణ స్త్రీలవల్లనే ౬ కోట్ల చండాలు లేర్పడినారా? అటుల వాదనకొరకు ఒప్పుకున్నను యిప్పుడు బ్రాహ్మణులని అనుకొనబడువారికి అవమానకరము కాదా? లేక వారి పూర్వ బాంధవ్యమును పాటించియైనా వారిని మానవ మాత్రులుగా చూచి, వారిని అస్పృశ్యతా ఘోరాంధకారమునుండి తప్పించి ఉద్ధరించుట యీనాటి బ్రాహ్మణుల ముఖ్య ధర్మముగదా!

తిమ్మని బ్రహ్మని జేయు నేటి కాంగ్రెసు మహానాయకులు అస్పృశ్యతా ఘోర రాక్షసిని విచ్ఛిన్నము జేసి ౬ కోట్ల పంచమ సోదరులు కూడా మానవులే యని తలంచి వారికికూడా కలుపుకొని భారత స్వాతంత్ర్యము కొరకు పోరాడనిది హిందూమహమ్మదీయైక్యత వల్లనే ఎటుల స్వరాజ్యము వచ్చును? పంచమ సోదరులతో సమాన సంఖ్యగల మహమ్మదీయ సోదరులచే తగాదాలుపడి కొట్లుకొన్నందువల్ల ప్రయోజనము లేదని తెలుసుకొని వారితో రాజీ పడుచుకొనుటకు ఎంతయో ఆందోళన పడుచుంటిమే! ఎందువల్ల ౭ కోట్ల మహమ్మదీయులు మీ సోదరులు? వారిలో అమీరు మొదలుకొని, భిక్షగాడు ఫకీరువరకు సమానులే కాని హెచ్చుతగ్గులు లేవు. గనుక వారిలో మతాభిమానమును, సోదరభావమును, ఐక్యతాభావమును జాస్తి. అందువల్లనే వారు జనసంఖ్యకు తగినట్లుగా రాజకీయముగాను, సాంఘికముగాను, హిందువులతోను, గవర్నమెంటుతోను పోట్లాడి వారిహక్కులు వారు అనుభవించు చుండిరి.

ఇక ౬ కోట్ల పంచము సోదరులో, పాపము వారికి కొట్లు లేవు అధికమన్న ఎటువంటిదో ఎరుగరు; వారు మనుష్యులము కూడా కామేమో యన్నంత దుర్భరములో పడియున్నారు; వారికి విద్యలేదని వేరే చెప్పనవసరము లేదుగదా. అటువంటి అమాయకపు సోదరుల హక్కులు, అగ్రవర్ణ హిందువులందరు కలసి వారిని వంచించి అనుభవించు చుండిరన్న అతిశయోక్తి యేమియు లేదుగదా! వారికి శాసన సభలలోగాని, జిల్లాబోర్డు, తాలూకాబోర్డు, మ్యునిసిపాలిటీలలోగాని వారికేమియు ప్రాతినిధ్యము లేదన్నను చెప్పలేను. ఇప్పుడు వారికి న్యాయముగా రావలసిన హక్కులలో మారువంతుకూడా అనుభవించు చుండుటలేదు. విద్యలోను, అధికములోను, సాంఘిక రాజకీయములలోను చాల వెనుకపడియున్న మన ౬ కోట్ల పంచమసోదరులను, తలంచుటకే భయముగా యున్నది, ఘోరాపకారములు ప్రతినిత్యము వారిపట్ల చేస్తూ, అందరము భారతీయులమే, సోదరులమే యన్నమాట మరచి, ఒకరిని ఒకరు వంచించుకొను మన స్వభావములకు ఐక్యత ఎటులకుదురును? ఎటుల స్వరాజ్యము వచ్చును? ౬ కోట్ల పంచము సోదరులను అస్పృశ్యతా మహాంధకారములోనుంచి తొలగి

గారును మనసోదరులేయని ప్రేమించి. వారి యొన్నత్యము కొరకు పాటుపడి, వారితోపాటు అందరము నొక యేకకుటుంబ సోదరులమే, భారతీయులమే యని భావించి 33 కోట్ల భారతీయులు ఏక కంఠస్వరముతో స్వరాజ్యము కోరిన తక్షణమే వచ్చునుగాని, కుల మత్సరములు పాటించి, మన ౬ కోట్ల పంచమ సోదరులను దూరముగా నుంచి, వారికి అజ్ఞానాంధకారములోనుండి విద్య, ఆర్థిక, సాంఘిక, రాజకీయములలో అభివృద్ధికి తీసుకొని రానిది మనకు స్వరాజ్య మనునది కలలోని పలువరింతయే కదా.

మాలవానితాకిన, నాబట్టలతో స్నానము చేయవలెను. మాలబాలికను కుండలు ముంచిన నూతినీరు త్రావిననాడు మూడు దినములు గోమూత్రము నుపవాసముండియు సుజీర్ణమగుటచే శుద్ధుడగునని వ్రాసినారు. ఏమి యీనాడు భారతి? బ్రాహ్మణ స్వార్థపరత్వ నిచ్చగాతలు! ఏవిధముగా ఆచరించు బ్రాహ్మణు లెంతమంది యున్నారు? రైళ్లలోను, పబ్లిక్ ఆఫీసులలోను, కోర్టులలోను, పైపంచమ ఆఫీసరుల పాదసేవచేసి వుద్యోగములు సంపాదించుటలోను, హాస్పటల్సులోను యీనాలుసోదర, సోదరీ మణులతో ఎంతకు కలసియుండెదరు? హాస్పటల్సులో ఎందుకు మాలయను వారిని అంటుకొని మైలగుడ్డలతో తిరుగరు. ఎందుకు మాలల సరసన కూర్చుని ఇంగ్లీషు విద్య సంపాదించెదరు? ఏటికి మటుకు అంటులేదు కాబోలు! అప్పుడు వారి బ్రాహ్మణ్య మేమోట బండదైనదో! ఆపద్ధర్మమని చెప్పుదురు కాబోలు (పైవ్రాత అగ్రవర్ణ హిందువులకు కూడా వర్తించును) యిక మనుధర్మమును ఆచరణ ఎక్కడనయ్యా అంటే శుద్ధఛాందస సనాతనులకు పెట్టని కోటలైన పల్లె గ్రామములలోనే! మన ౬ కోట్ల పంచమసోదరులను కుక్కలకన్న నీచముగా మాని, అగ్రవర్ణ హిందువులు మానవత్వమునుకూడా నశింపచేసుకొనుచున్నారు. పల్లెటూళ్లలో మాల మాదిగ క్రిస్టియను భేదములులేవు అందరిని ఒక విధముగానే సన్మానించెదరు. ప్రస్తుతము పంచములమగు మనము తిరవు వస్త్రాలబట్టి చూచు నెపముకు, నైతికముగా విచారించినను, మన్య భావులును, ఛండాలులును, మానవరూపములతో యున్న పశువులను అగ్రవర్ణ హిందువులలోనే మూడు పాళ్లు పైగా యున్నారు. అగ్రవర్ణములు పెట్టు రాక్షస కృత్యములను ఓర్చి, ఎన్నియో శతాబ్దములనుండి ఓర్పుతోయున్న పంచమ సోదరులు శాంతమూర్తులు కారా? ప్రత్యుపకారము చేయని పరోపకార పరాయణులు కారా? అటువంటి ౬ కోట్లు పంచమ సోదరులను, అగ్రవర్ణ హిందువులు. స్వార్థముకొరకు, నీచముగా పలుకష్టములు పెట్టి కుక్కలకన్న నీచముగా చూచుచున్నప్పుడు మిస్ మేయోవంటి అమెరికా దుష్టస్త్రీలు భారతీయులను గురించి నీచముగా వ్రాసినదన్న తప్పేమి? మనము పంచమ సోదరులను పెట్టు కష్టములు మానతలవరకు మన మనుష్యత్వమును మనసోదరు పంచమ మనపు నశింపు చేసుకొను చున్నంతవరకు మిస్ మేయోలవంటివారి వ్రాతలు మనకు మహాత్మ్యతీకృప్తవు. మనకి మానసత్వము వదలదు. మనకు మనుష్యత్వమే యున్నదనియు, మన మందరము భారతీయులమనియు, సోదరులమనియు, మనకు గర్వముండునెడల, ౬ కోట్ల అస్పృశ్య సోదరులను వెంటనే ఉద్ధరించుటయే మనము, మిస్ మేయోకు యిచ్చు సరియైన జవాబు.

పంచమ సోదరులారా! అజ్ఞానముచే మీ స్థితి మీరు తెలుసుకొనలేక అధః పతితులై యున్నారు. మీయందు మీరు నిశత్వ మారోపింపజేసుకొని మీరు తక్కువ వారమని భావించుచున్నారు. అది యొంతయు పొరబాటు. స్వార్థపరులై అగ్రవర్ణ హిందువులు, మిమ్ములను అన్ని విధముల నీచస్థితిలో అణచిపెట్టియుంచి, మీరు తక్కువవారని మీకు కల్గించిన దురభిప్రాయము గాని మరేమియు గాదు.

ఒక క్రీస్తు మతప్రచారకులు సోదరులకు కూడా వారి మత మును గురించి క్రైస్తవ ధర్మమును తెలియపరచుటకు సం వత్సరము అనేక దూరదేశ ప్రయాణములు చేసి సంపాదించిన మానవ ప్రపంచము గురించి ధైర్యము గా వారి వాక్యములు మా యెప్పుడు కొనియాడవలె నని వారికి చెప్పి తమ మతము వారి అధ్యక్షుడు ఒక క్రీస్తు భారతీయులకే కాదు, ప్రపంచమునకే కూడా ధైర్యము చాలును. అప్పుడే కదా వారు నిజమైన భారతమాత పుత్రులై వెలయగలరు. (వారికి మన పూర్వీకముగా తోడ్పడువారందరు కూడా) అటువంటి మహనీయులు వెంటనే వచ్చునట్లు శ్రీవలపాటి జగదీశ్వరుడు పాపంచమనోదయ అందరి హృత్కమలములలో ప్రవేశించి వారి నిజస్థితి తెలుసు కొని గతించిన ప్రేరేపించి, వారికి వెంటవలసిన న్యాయమైన అన్ని హక్కులు వారు పొందుటకు తగిన ఆత్మశక్తి యివ్వగలందులకు పరమేశ్వరుని ప్రార్థించు చున్నారు.

చదలవాడ నాగభూషణరావు చౌదరి

ఇందూరు మహారాజు

ముంతాజ్ బేగము కేసు సందర్భములో చాల గాలివాన జరిగిన యనంతరము రాజ్యమును కోలుపో యిన వదలి, విదేశముల కేగిన మహోల్కారుగారు అర్య సామాజికాచారముల ననుసరించి ఇందూరు నగరమున అమెరికను కన్య నొక్కతెను వివాహమాడ నున్నారు.

గత వేదివధువగు మిల్లర్ కన్య అమెరికా దేశ మునుండి వచ్చి బొంబాయి నగరమున బసచేసియున్నది.

మహారాజు యీ వార్తను పత్రికల కెక్కించవలె ననుగ్రహ ము కలిగింది విరళమ ప్రచురణా నివాస. వివాహము ఇందూరు నగరమున ఒక్క వారము దినములలో జరుగనున్న దను వదంతి గలదు.

గత వారము ,,ఎస్ ఎస్ నౌకలో వచ్చి మిల్లర్ కన్య బొంబాయినగరమున అబ్దుల్ రషీద్ అనునొక మహమ్మదీయునితో దిగినది. రషీద్ యిప్పుడు మహారాజాగారి మిత్రుడు. ఇతడు మహా రాజాగారితో ఖండాంతరము అన్నింటిని చుట్టియుం డెను. చాలా బొంబాయి నగరమున హత్య గావిం పబడిన సమయమున నీత దానగర మునందే ప్రత్యేకముగ మకాము పెట్టుకొని యుండెను.

మహారాజాగారు పండరి పురయాత్ర గావించి న యనంతరము వివాహ తంతు నిందూరు నగర మున కేగెదరు. ఇంతవరకును హోల్కారు వంశమం దు విదేశ రక్తము చేరియుండలేదు. వేదోక్త ఆర్యశా స్త్రము వివాహ విధానంతమున జరుగుచున్నది. రాష్ట్రమందలి ప్రజ లార్యధర్మ నిమగ్నులై యున్నారు. మిల్లరు కన్యక హిందూమతమును స్వీకరించునని. వివాహోత్సవ మహోత్సవములు పూర్ణముగ మిల్లరు కన్య ఆర్య సమాజ సిద్ధాంతముల ననుసరించి హిం

దూమతమును స్వీకరించును. ప్రస్తుతము బొంబాయి నగరమునందున్న ఇందూరు నగర దూర ప్రాంతములో నున్న బర్వానిలో మహారాజాను వెళ్లి కలిసి కొనును. మిల్లరు కన్యతో వివాహ ఆర్య సమాజవిధు లను జరుగునది.

అమెరికన్, కాన్సల్, భయపెట్టుట

బొంబాయి నగరమునందున్న అమెరికను అధి కారి (కాన్సెల్) మిల్లర్ కన్య భారతదేశమున యడు గు పెట్టిన వెంటనే ఆమెతో విశేషముగ సంభాష ణము గావించెను. మహారాజాతో సంబంధించిన విష యముల నన్నింటిని వివరముగ పరిశీలించి ఆయనను వివాహమాడవలదని గట్టిగ వాదించెను. ఆకన్య అతని బోధనల నాలించిన యనంతరమేనియు యించుకేని యు జంకలేదను. ఎవరెంత భయపెట్టినను తన యభి ప్రాయమును మార్చుకొనజాలనని యు, తప్పక ఇందూ రు మహారాజాగారిని తాను వివాహమాడెదనని యు, యికనెట్టి యాటంకము వచ్చినను తాను సహింప లేనని యు అమెరికన్ అధికారికి యామె ప్రత్యుత్తర మొసంగెను. అమెరికా దేశమున మిల్లరు కన్య మ హారాజాగారు కలిసికొని యుండిరనియు గాని యొప్పుడు యే తావున నీ సంధానము జరిగెనో మాత్రము వివర

ములు తెలియుటలేదు. మహారాజాగారి యొవని అందమునకు సకలము చాలుని వరించెదరని వార్త యొక్క టికెలను గాని దీనిని నమ్ముటకు వీలు కానబడుటలేదు. వీలవద, ఈయన ఓవరికే జలపాతముగా భారత దేశము చేరకే గాని ప్రతిబింబ వీరి పరిసరముల కేవి యు చేరియున్నట్లు కానబడుటలేదు. దీనివలన పైవిష యమును నమ్ముటకు వీలు చిక్కుటలేదు.

ఓడమీద యున్నంత కాలమును యీయమ భారతీయుల తోడనే కలసి మెలసి యుండెను. నల్ల వది గాని యూరోపియనులతో కలిసి గోరగనున్నట్లు కానుపించదు.

గుణవతి

మిల్లరు యువతి సుగుణ సంపత్తికల సౌందర్య వతి, సహజ సౌందర్య సౌకుమారముల నే యెక్కుడుగ భావించునది గాని, కృత్రిమ సౌందర్య మార్గముల నన్వేషించుటతో కాలము గడుపదు. అమెరికా దేశ మందలి యువతులందరును తలల కత్తిరించుకొనుచున్న సమయమున నీయమ యింకను అట్టి సంస్కారము నింతమాత్రమును గావించుకొని యుండలేదు. అది అసభ్యమని యామె తలంచును. మంచివస్త్రములను నల

మనుమని కొందరు చెప్పుకొనుచున్నారు. ఈయమ మహారాజుయొక్క మూడవ భార్యగానున్నది.

మిల్లరుకన్య కానుపించుటలేదు!

నిన్నటిదినము (౧౨ వ తేది) బొంబాయి పత్రికలలోని వార్తలు ఆశ్చర్యకరములై యున్నవి. ఇంతవరకును మెజస్టిక్ హోటలులందు పనిచేసియుండిన మిల్లరుకన్య హఠాత్తుగా మాయమైనది. ఎవ్వరికిని కానుపించుటలేదు. అనేకమంది అనేక విధములు చెప్పుకొనుచున్నారు. ఈమెంగురించి పోలీసువారికి గాని ఆమెరికను అధికారికి గాని యెక్కడ అదనపు విషయములును తెలియుటలేదు.

కొలంబోకు ప్రయాణమాయెనా?

మహారాజా వారు తుకోజీరావు హోల్కారు గారు కొలంబో నగరమునకు ప్రయాణమైనట్లు తంతి వార్తలు వచ్చినవి. అందుమీద మిల్లరుకన్య కానుపించుటలేదను గాంచినవారికి యామెకు కొలంబో నగరమునకే ప్రయాణమైనట్లు తెలుపుచున్నారు.

రాణి ఇందిరాబాయి నిరశన ప్రతిజ్ఞాయెనా?

కొలంబో నగరమునకు రాజాగారు రాగానే మ్యూజిక్ కలసికొని వివాహము చేసికొన యిత్నించుచున్నట్లు [illegible] ఇందిరాబాయి ఎక్కువ దుఃఖపడియుండెను. కాని యిటీవల తన భర్తయొక్క నడవడిని గూర్చి వినిన వర్తమానముల విషయములను [illegible] నిరశన ప్రతిజ్ఞానివి [illegible] అన్నము [illegible] పోవుటయె గాక సచ్చిదానంద [illegible] తెలుపుచున్నవి.

ఈ వివాహ సంగర్భమును బొంబాయి [illegible] యిండియన్ [illegible] తెలిసికొనువారును [illegible] మిల్లరు కన్య [illegible] విషయముల [illegible] కాని జాతీయ పత్రికలు లుకోజీరావుగారి చర్యలు ఖండించుచున్నవి.

౧౩ వ తేది మిల్లరుకన్య, ఆమె [illegible] స్త్రీ మద్రాసు మెయిలులో నాలు [illegible] బయలుదేరి [illegible] వారి నిజమగు [illegible] మద్రాసునుండి కొలంబోకు పోయినట్లు తెలియవచ్చినది.

౧౬ వ తేది తుకోజీరావు హోల్కారుగారు కొలంబో నగరమున అస్వస్థులై యున్నారు. ఆ విషయములన్నియు విదేశములలో దేశమంతట వ్యాపించి [illegible] ఆశ్చర్యపడిరి.

మిల్లరుకన్య కొలంబో సురక్షితముగ జేరినది. ఆమె తన హోటలు విడిచి యెక్కడకు పోవుటలేదు. ఆమె హిందూమతము కొలంబోలో స్వీకరించునని [illegible] మిక్కిలి తెలుపుచున్నది.

వీరి వివాహమునకు ఇండోరు [illegible] చున్నారు. ఇండూరు ప్రజలు [illegible] నటుల లేక వైస్రాయిగారును ఈ వివాహమును సుముఖతతో చూడరని భయపడుచున్నారు. అందుచే మహారాజాగారు కొలంబోనుండి త్వరలో [illegible] వారెయ్యెరని తోచుచున్న ఇందూరు నగరమునుండి యనేక ప్రముఖులు రాజాగారితో సంప్రదించుటకై పోయియున్నారు.

సావంత్వాడీ సంస్థానము

ఇది బొంబాయి రాజధానిలో చేరియున్న యొకచిన్న దేశీయ సంస్థానము. దీని వార్షిక రాబడి సుమారు ౭ లక్షలు. అనగా మన రాష్ట్రములో ఇది ఆదాయ విషయమున నూరింట ఒకభాగమని చెప్పవచ్చును. ఈ ఆదాయములో నాల్గవభాగము వి [illegible] వచ్చుచున్నది. ఈ విషయమున మనమే కొంత అదృష్టవంతులము. మన రాజ్యములోని [illegible] ఆదాయము నాల్గవ భాగముకంటె చాలతక్కువది. దేశపు భూమిలో నూటికి ౧౫ వరకు వరిపంట పండునట్టి నేల; తక్కినది దాదాపుగా వ్యర్థమైన బంజరు. దేశస్థులగు కూలివారలో చాలమంది బొంబాయి నగరమునకును, కొంకణ దేశమునకును వెళ్లిపోవుచున్నారు. ఈ విషయమునందు గూడ మనము అదృష్టవంతులమే. ఏలయన, ౧౯౧౧–౧౯౨౧ వరకు గడచిన ౧౦ సంవత్సరముల కాలములో లక్షలకొలది మన దేశీయులు పర దేశములకు పోయినట్లు మర్దుం మాసుమరి రిపోర్టులో ఉన్నది. కాని ఆ సంఖ్య మొత్తము మీద సావంత్వాడీ అంత భయంకరముగ లేదు.

ఈ రాజ్యముయొక్క పరిపాలనము అక్టోబరు ౧౯౨౪ వరకు ఒక బ్రిటిషు అధికారియొక్క [illegible] పడిన Trusteeshp క్రిందనుండెను. పై సంవత్సరమున సింహాసనమెక్కిన శ్రీ మహారాజాగారు పరిపాలనమును స్వీకరించిరి. అప్పటినుండి ప్రజలలో [illegible] విషయమున కోరిక ఉద్భవించ సాగినది. ఈ రాజాగారు ప్రజలయందు మిగుల దయగలవారు. ఇతర దేశీయ రాజ్యములలోని కొన్నిటి [illegible] ఇచ్చట ప్రజలకు [illegible] డేలేదని అయినను, అడిగిన గాని అమ్మయైనను పెట్టదను సామెత ననుసరించి ఈ సంస్థాన ప్రజలు తమ అవసరములను ప్రభువుగారికి విన్నవించుకొనుటకై యొక మహాసభ (కాన్ఫరెన్సు) ను బొంబాయి నగరములోని పటేలు వీథియందు జాక [illegible] నడిపిరి. అధ్యక్ష [illegible] ధ్యాక్ష అగు [illegible] ప్రభువుగారి సౌభాగ్యతా విశేషములను ప్రశంసించి సంస్కారముల అవసరమును ప్రకటించిరి. వ్యయములు మితిమీరి యున్నవని యవి తగ్గింపవలయునని సూచించిరి. సభాధ్యక్షులగు శ్రీ జోషీగారు దేశీయ సంస్థానముల పరిపాలనా విషయమున బ్రిటిషు హిందూదేశము వారు [illegible] పోయినవారల ముందు [illegible] పరిపాలనము వెనుక బడునని, దేశీయ [illegible] విషయమున ఏర్పడిన కమీషనులో దేశీయ సంస్థానపు ప్రజల స్వాతంత్ర్యములు విచారింపబడ లేదని సూచించిరి. ప్రజలు ప్రభుత్వమువారికి తోడ్పడి దేశాభివృద్ధికై యత్నించ వలయుననియు కొన్ని చేతులు [illegible] సర్వము ప్రభుత్వమువారే చేయ వలయునని కనిపెట్టి [illegible] కూడదనియు సూచించిరి.

ఈ దేశమున బాలికలకు విద్యాభోధ బాలికలకు విద్య ఉచితముగా చెప్పబడు చున్నది.

మన దేశము వంటిగా ప్రారంభ విద్య ఉచితముగ చెప్పుచున్నారు. [illegible] విషయమున్నా [illegible] సంస్థానము [illegible].

౧. నిర్బంధ ప్రారంభ విద్య కొరకు [illegible] లో [illegible] సమావేశములు [illegible] లు స్థాపించ వలయునని [illegible] మూలు చక చకగా పరిష్కరించ వలయునని తీర్మానము అంగీకరింప బడినవి.

ఈనాల్గు తీర్మానములు మనకు కొంచెము ౧ ప్రారంభవిద్య నిర్బంధ ముగులు మనకును అత్యవసరమే. ఏలయనగా మన దేశములో చదువుకొన్న వారి సంఖ్య నూటికి ముగ్గురే. ౧ లోకల్బోర్డు సంఘములు మనకున్నవి కాని మెంబర్లను ఎన్నుకొను పద్ధతి వేరు కనుక లోకల్బోర్డు సంఘములు సక్రమమైనవి, కావని తెలుపుట తప్పుకాదు ౩. మునిసిపాలిటి (మస్లి సుపత్తాయిలు) మనకుకూడా లేవు ఒక హైదరాబాదులో మాత్రము ఉన్నది. దానిలోనైనను మెంబర్లను ప్రభుత్వమువారే ఏర్పరతురు కనుక మునిసిపాలిటీలు యథార్థమున మనకును లేవనియే ఘంటాపథముగ చెప్పవచ్చును ౪ దీవాని మొకద్దమా విషయము మనమును కూడా ఆలోచించ తగినదే.

దేశవాసుల పద్ధతిని తొలగించవలెనని సంస్థానప్రజలు ప్రభువుగారిని కోరినారట ఇది మనమును కోరదగినదే.

మొత్తము మీద ముఖ్య సమస్యలలో మనకును సావంత్వాడీ ప్రజలకును సమానములుగు అవసరములే కానవచ్చుచున్నవి ఇతర భేదము ఒక విషయము మాత్రము కనుపడుచున్నది. 'అడుగనిది అమ్మయైనా పెట్టదని వారు తత్వముకు గ్రహించిరి, అనగా అడిగితే అమ్మ పెట్టుతుందని వారి నమ్మకము. అడిగితే అమ్మ కొట్టుతుందని మనకు భయము. కాని ఇది ము విచారించినచో అమ్మ అడిగితే కొట్టదు. పెట్టతే పెట్టును, లేనిచో ఊరకుండును. కాని కొట్టుట మాత్రము కొట్టదు. ఈ తత్వమును మనము యెంత త్వరగా గ్రహించిన అంతమేలు. సర్వే జనాస్సుఖినో భవంతు!

వివిధ విషయములు

కమిషను బహిష్కారము

మధ్య పరగణాల ధారాసభ్యులు ౧౧వ తేదీని సైమను కమిషను బహిష్కరింప వలెనని తీర్మానించి ౧౪వ తేదీన హిందూ మహాసభవారు కూడ బహిష్కార తీర్మానము చేసిరి

అగ్ని ప్రమాదము

తిరునవల్లి (మద్రాసు) లో సుమారు ౫౨౦ ఇండ్లు [illegible] ౧౦వ తేదీని కాలిపోయినవి. ౫౦౦ మంది దుఃఖితులై బాధపడుచున్నారు. సుమారు ౧౦ వేల రూపాయిల నష్టము.

ఇంగ్లాండులో వరదలు

థేమ్సు నది ౫౨౦ ఆయినను యుద్ధములేక అవస్థపడుచున్నారు. ఇండ్లు, సామానులు, వీధులలో తేలుచున్నవట.

చికాగో విశ్వవిద్యాలయము

వైద్య శాస్త్ర పరిశోధనకు రాక్ఫెల్లరు గారు, వారి సతియు ౧౦ లక్షల డాలరులను విరాళమొసగిరి. మానవకోటి ఆయుర్దాయము హెచ్చించుటకు పరిశోధనలను సలుపుచున్నారట

ఇటలీలో క్రొత్త పద్ధతి

ముస్సోలినీ గారు క్రొత్త శాసనము చేయుచున్నారు దీనివలన సేద్యమునకు తగిన భూములన్నిటిని వ్యవసాయములో పెట్టుటకు రైతులకు పరపతినిచ్చెదరట. వ్యవసాయమునకు పనికివచ్చు భూముల సౌకర్యములను కలుగజేసెదరు.

యూరపులో క్రొత్త సంధి

ఇటలీ, యుగోస్లావియా ఒక ఒడంబడికను చేసికొనినవి. దీని వలన అల్బేనియా రాజ్యమునకు అంతరంగిక విషయములలో పరిపూర్ణ స్వాతంత్ర్యమును, ఇటలీ పాలనలోనున్న యుగోస్లావు జాతి ప్రజలకు యుక్తమగు ఆదరణము నొసగబడును. బర్లిను దేశమీయొడంబడిక వలన భీతిచెందుచున్నది. ఇటలీ నానాటికి తూర్పున బలము హెచ్చుచున్నదని ప్రాచ్యజాతుల సమితి యొకటి అవసరమని తలచుచున్నది

గాలియోడల అన్యోన్యకమునకు సన్నాహము

అమెరికను బ్యాంకులు, ఇతర దేశములలో గాలి విమానముల వ్యాప్తికై గొప్ప సన్నాహము చేయుచున్నారు దీనికై ఒక లక్షకోట్ల రూపాయలను వెచ్చింప సంకల్పించుచున్నారు. కర్తిసు విమానముల ఎగురవేత కంపెని వారి సాయముతో పరికరములను కొన్నారు

యుద్ధపరికరముల నిర్మాణము

అమెరికా దేశము ౧౫ కోట్ల డాలరులను యుద్ధ నౌకల నిర్మాణమునకు ప్రత్యేకించి యున్నది ఈ ధనము దేశరక్షణమునకు గాని, పోటీకి కాదని నౌకా కార్యదర్శిగారు వక్కాణించిరి కాని యీ విషయము [illegible] నౌకాసంఖ్య తగ్గింప [illegible] బ్రిటిషువారిదే ప్రాధాన్యత [illegible]

బర్మ్మ సవరంగుల పెట్రోలియం కంపెని

[illegible]

స్థానికవృత్తాంతములు

మహారాజా బహద్దుర్ గారు

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దుర్ గారు ఉస్మానాబాదు, గుల్బర్గా మున్నగు స్థలములయందు పర్యటనము సలుపుచున్నారు. ఈ సమయమున స్థానికులు మహారాజా వారికి విజ్ఞాపన పత్రముల నర్పింపనున్నట్లు తెలియుచున్నది.

నవాబు హైదర్ నవాజ్ జంగు

డాక్టర్ హైదర్ నవాజ్ జంగు బహద్దుర్ గారు చివరకు కొలది మాసముల కిందట ఉపకార వేతనముపై సెలవుగాని ఈ పదవికై ఎవరో యొక ఆంగ్లేయుడొకరు నియమింపబడనున్నారట

నేరస్థుని మరణము

విశ్వసఘాతుకత్వ ధనాపహరణాభియోగము నందలి మొదటి నేరస్థుడగు మహమ్మదు షరీఫ్ అను వాడు కేంద్ర కారాగారమున నిన్నటి దినము మరణించెను.

టెన్నిస్ పోటీలు

౨౧వ తేదీనాడు జరుగనున్న టెన్నిస్ పోటీ చివర పందెములను గెలుచుటకు శ్రీ సైబాము గారు వెడలుచున్నారని తెలియుచున్నది.

లతీఫ్ యార్ జంగు గారు

అబ్కారి శాఖములకు నవాబు లతీఫ్ యార్ జంగ్ బహద్దుర్ గారికి వేయిరూప్యముల ఉపకార వేతన మివ్వబడునట. పదునైదు వేల ఈనాము కూడ ఇవ్వబడును.

రైలు ప్రమాదము

మొన్న సోమవారము నాడు రాత్రి ఒక ముసలమ్మ సీతాఫలమండి స్టేషను యొద్ద రైలు క్రిందపడి మరణించెను

ప్రత్తి బేళ్లు తగులబడుట

బొంబాయిలో 15వ తేదీని పగలు 3 గంటలకు సెవ్రి ప్రాంతమున 4500 బేళ్ల ప్రత్తి కాలిపోయెను. రెండు దినముల క్రిందట యిట్టి ప్రమాద మొకటి జరిగియుండెను. మొత్తము మీద మూడు దినములలో 20వేల బేళ్ల ప్రత్తి నాశనమయ్యెను. ఈ దహనములకు కారణము తెలియకున్నది

ఇబన్ సాద్

హెజ్జాజ సుల్తానగు ఇబిన్సాద్ గారు క్రొత్త కొన్ని శాసనముల ప్రకటించినారు [illegible] పురుషులు పట్టు టోపీలు ధరియించుట వలదు బహిరంగ విషాద ప్రకటన కూడదు. పడ్డీ వ్యాపారము శిక్షార్హమగు గొప్ప అపరాధము. స్త్రీలు పురుషులు బహిరంగముగ కలిసి మెలసి సంచరింపకూడదు

భారత యువక సంఘము

ఈ సంఘము యొక్క మద్రాసు రాష్ట్ర కేంద్ర సంఘమును స్థాపించుటకై డాక్టరు అనిబిసెంటుగారు అంగీకరించినట్లు ఆయుధ ఎకరముల భూమిని విరాళమిచ్చిరి. అక్కడ మరి కొన్ని యీ కేంద్రసంఘము స్థాపింపబడును. ఈ యుక్తమగు సమయమున ఒక గ్రంథాలయము, ఒక ధర్మ వైద్యశాలయు స్థాపింపబడును

విశేషములు

చంద్రమండలమునకు ప్రయాణము

చంద్రమండలమును విమానముమీద సమీపించుటకు జర్మను శాస్త్రజ్ఞుడు ప్రయత్నించుచున్నాడట. దీనికి ౨౩౯౦౦౦ మైళ్లుననిట. అమెరికనులు తోడ్పడుచున్నారు ఆయనతో ఇంకొక ప్రయాణికుడు గాక 330 మైళ్ల (ఎలాగో) పనిముట్లు ౧౩౭౫ మైళ్ల ఆహారమును గొంపోయెదరట.

జర్మనీలో మరణదండన నెత్తివేయ వలెననుచున్నారు

అనవసరమును బట్టి మరణదండన విధించవలెనని జర్మను శాస్త్రజ్ఞుడు చెప్పుచున్నాడు. ఇంకను దాని పూర్తిగ తీసివేయుటకు సమయము రాలేదనుచున్నారు. కాని పత్రికలు చాల వరకు మరణశిక్షను పూర్తిగ తీసివేయవలెననుచున్నవి.

డెన్మార్కులో ౧౮౫౦ నుండి ఎవరిని ఉరి దీయలేదట. హాలెండులో ౧౮౭౦లో మరణదండన నెత్తివేసిరి. నార్వేలో ౧౮౭౫లో ఎత్తివేసిరి. స్వీడనులో ౧౮౯౦ నుండి ఎవరిని ఉరిదీయలేదు. ౧౯౨౧లో ఉరితీత నెత్తివేసిరి

ఆస్ట్రియా శాసనములో మరణదండనను ఉద్దేశింపలేదట. చాలకాలము క్రిందటనే ఆస్ట్రియాలో ఉరితీతను ఆస్ట్రియను రిపబ్లిక మొదటి జాతీయ సభ రద్దుచేసెనట. జర్మనీలో గూడ ఎత్తివేయుటకు ఆందోళన సల్పుచున్నారు

త్రాగుడు

౧౯౪౦ సంవత్సరము వచ్చునప్పటికి ప్రపంచములో పూర్తిగ త్రాగుడు ఉండదని పుస్సీఫుట్ జాన్సన్ గారు సూచించుచున్నారు

రట్లాం మహారాజుగారు

రట్లాం మహారాజా తనకు పిల్లలు పుట్టినప్పుడెల్ల ప్రజలనుండి తల కొక రూపాయి వసూలు చేయుచున్నారట! ప్రజలు తమదగ్గరనుండి డబ్బు తీసికొనకున్న ఇంకను రాజాగారికి తామర తంపరగ సంతానముండ పిల్లలనిచ్చుటకు భగవంతుని ప్రార్థించెదమనుచున్నారు

గేదెకు ఆవుదూడ పుట్టుట

సేలం జిల్లాలో బాపనాయకను పేటలో వేంకటప్ప అనువాని దగ్గర గేదె యొకటి కలదు, దానికి చనిపోయిన ఆవుదూడ పుట్టెను. నక్కరూపములో నున్నదట దాని శరీరము మధ్యను ఒక్కటే కాలున్నదట. పాదములో అయిదు వ్రేళ్లు గోళ్లున్నవట దాని మొగము రంగు కోతివంటిది పండ్లు, గుబురుగాయున్న తోకను జూచిన నక్కరూపమని తోచకమానదట.

గడ్డము మీసములతో పిల్లపుట్టుట

రమనాడ్ జిల్లాలో ఒక కోమటివాని భార్యకు గడ్డము మీసములతో పిల్లపుట్టినదట.

౭౦ ఏండ్ల పెండ్లికొడుకు

ఒక కోటీశ్వరుడగు ధాత్రి ప్రొద్దుటూరి పెండ్లికొడుకు తల్లిని మోహించి పెండ్లియాడెను. ఆమె వయస్సు ౨౦ ఏండ్లు. పెండ్లి జేసికొన్న ప్రాయమని చేత విల్లునవ్వు. ఇతనికిది మూడవ పెండ్లికూతురు ౧౧ గురు పిల్లలు, ౫౧ మనుమలు మనుమరాండ్రును, ౫ గురు మునిమనుమలు మునిమనుమరాండ్రున్నారు.

గోలకొండ పత్రిక

ప్రథమ సంవత్సర పుష్య బ॥ ౧౧

బుధవారము

బొంబాయి కార్మికులసమ్మె

―――

“గోరుచుట్టుపై రోకలిపోటు” అనునట్లు దుర్భిక్షమున నిలయమగు భారతదేశమున నిట్టి యనర్థదాయకములగు సమ్మెలు చీటికి మాటికి సంభవించుట మన దురదృష్టము. పరదేశీయుల తంత్రముచే మనదేశపు సంపద నానాటికి క్షీణించుచున్నది. దీనితో బాటు నిట్టి సమ్మెలవలన గూడ ఆర్థిక విధానము, సంపద మరింత క్రుంగిపోవును.

ఈ సమ్మె ప్రారంభమయి నేటికి సుమారు రెండు వారములయినది. అయినను కార్మికులకును, యంత్ర స్వాములకును సంధిపొసగు సూచనలేవియు నగుపడుట లేదు. ౧౧ యంత్రాగారములు మూయబడియున్నవి ౭౧ వేలు పనివాండ్రు పనిలేక పడియున్నారు. వీరిలో అనేకులు సత్వరపరిష్కారము గూర్చి యాశ వదలుకొని తమ గ్రామములకు వెడలిపోయిరి. అయినను యంత్రస్వాములు తమ పూర్వపు పట్టులను విడువకున్నారు. పనివాండ్రును తమ సత్వరముగ్రక్కు పోరాడు నిశ్చయించుకున్నారు. ఉభయులును సమ్మెలనే సమ్మె సాగించిన, తాము నష్టపడుటయే గాక, దేశము మొత్తము పరిశ్రమకు ముప్పు దెచ్చిన వారగుదురు.

కారణములు పరిశోధించిననో, ఈ సమ్మెకు, యంత్రస్వాములే ముఖ్యముగా బాధ్యులు. వస్త్ర పరిశ్రమకు సంరక్షణ కావలెనని టారిఫ్ బోర్డువారిని వేడి, వారు యంత్రాలయములని ర్మాణపద్ధతులలోను, కార్యక్రమములోను పరివర్తనలు జరుగవలెనని సూచించిరి. ఈ సలహాను సాకుగా గొని యంత్రస్వాములు, తమ యంత్ర నిర్మాణములలో “రంపుకముల్ల పద్ధతిని” “మూడుమగ్గముల” విధానమును అమలులో బెట్టిరి. ఈమార్పు సమ్మెకు కారణభూతమయ్యెను.

యంత్రాలయాధికారులు, పరిశ్రమాభివృద్ధికై యీ మార్పు అవసరమని వాదించుచున్నారు. ఈ నూతన పద్ధతి నవలంబించినచో నొక్కొక్క పనివానికి తొల్లింటివలె ౪౦ రూ॥ గాక యిప్పుడు ౮౦ రూ॥ యిచ్చెదమనుచున్నారు. టారిఫు బోర్డువారే యిట్టి సంస్కార మవసరమని ప్రకటించినపుడు కూలివాండ్రు తిరుగుబాటు కేవల మక్రమమని నుడువుచున్నారు.

కాని యీవాదము కేవలము కుయుక్తితో గూడుకొని యున్నది. ఈమార్పు కావలెనని టారిఫు బోర్డువారు సూచించుట నిజమే. కాని యీమార్పుతో బాటు మరికొన్ని సంస్కారములుగూడ నమలు జరుపవలెనని వారు సూచించిరి. యంత్రములలోనే గాక, పరిశ్రమ నడుపు పద్ధతిలోను మార్పు కావలెను; రోజుకూలిమాని “గుత్త” పద్ధతి ప్రకారము కూలి నివ్వవలెను; కార్యకాలము తగ్గింపవలెను; సెలవు దినములగూర్చి క్రొత్త యేర్పాటు కావలెను; నేత్కై మంచి ప్రత్తి నుపయోగింపవలెను; మున్నగు నవరణలు వారు ప్రతిపాదించిరి. వీటినన్నిటిని సరకుగొనక సొంత లాభమునకై, ఒక్క మార్పునుమాత్రమే ప్రవేశబెట్టుట యధర్మము.

ప్రస్తుతము ఒక్కొక్క పనివాడు ౧౨౦ కదుళ్లను సరిజూచుచున్నాడు క్రొత్తపద్ధతి ప్రకారము ౨౪౦ కదుళ్లను పరామర్శింపవలెను. ఇట్లు కార్యభారము రెండింతలు కాగా మునుపటివలె పనివాడు ౧౦ గంటలు పనిచేయజాలడు. అది యతని శక్తికిమీరిన పని. ఇంతియేకాక పని రెట్టింపుతో బాటు కూలికూడ రెట్టింపుకావలెను. మొదట ౪౦ రూ॥ వచ్చువానికిప్పుడు ౮౦ రూ॥ చెందవలెను కాని యంత్రస్వాములు ౫౦ రూ॥ మాత్రమే యిచ్చుటకు పూనుకొనియున్నారు. ఈ నూతన యంత్రవిధానము మిల్లులలో ప్రవేశపెట్టిన ౧౨ వేల పనివాండ్రు పనినుండి తొలగింపబడవలెను. ఇట్టి పరిస్థితులలో పనివాండ్రు సమ్మెకట్టుట యందు వింతలేదు.

యంత్రస్వాములు యంత్రములలో అభివృద్ధి పరికరముల ప్రవేశబెట్టుట ప్రశంసార్హమే. కాని యిట్లుచేయుటకు పూర్వము కార్మిక సంఘములతో సంప్రతించి కార్మికుల యభ్యంతరములను నివారించియుండిన బాగుగ నుండెడిది. యంత్రముల మార్పుతోబాటు, అవి సాగుటకుగను కార్మికుల క్షేమకరముగ సాగుటకు తగినట్టి సంస్కారములు వసతులు, కూలి, కాలముగూర్చి చేసియుండిన యిప్పటి క్లిష్టస్థితి రాకయుండెడిది. తమకు ధనబలమును, సంఘబలమును, నిర్మాణబలమును గలవని, కూలివాండ్ర క్షేమము, స్వత్వములను ఉపేక్షించి యంత్రస్వాములు ప్రవర్తించుట తగదు. ఇంగ్లండులో ధనస్వాములు కార్మికులతో శాశ్వత సఖ్యము పొసగుటకై యనేక విధములపాటు బడుచుండ, మనదేశపు ధనస్వాములు కార్మికులకు ప్రాథమిక హక్కులను గూడ నొసగక, వారినిట్లు సమ్మెకు ప్రేరేపించుట మంగళకరము గాదు.

పనివాండ్రు తొందరపడి వర్తింపరాదు వారి హక్కులను సంపాదించుటకు సమ్మె మాత్రమే సాధనము కాదు. అదియునుంగాక సమ్మెవలన వారికి ఎక్కువ కష్టములు గలుగును. ప్రస్తుతము వారికి ధనబలము, సంఘబలము చాల తక్కువగ నున్నవి. కాన సాధ్యమైనంత వరకు సమస్యను శాంతి సాధనముల ద్వారనే పరిష్కరింప జూచుట శ్రేయము. కార్మిక నాయకులగు జోషి గారు జాబ్వాలగారు శ్రద్ధవహించి యీవిషయమయి పాటుపడవలెను.

ఇట్టి పోరాటములు జరుగునపుడు దాని నివారించుటకు తగు సంఘము లేకపోవుట విచారకరము. ఈ విషయమున ప్రభుత్వమువారు కూడ యెట్టి చర్య గొనక మౌనమూనియుండుట శోచనీయము. ప్రభుత్వము వారీ వస్త్ర పరిశ్రమకు రక్షణ నొసగియుండిన, యీ పరిశ్రమ చిక్కులు చాలవరకు నివారణమయియుండును. ఇంగ్లండులో బాల్డ్విను గారు మొట్టమొదట బ్రిటిషు దినుసులకును, తరువాత సామ్రాజ్య వస్తువులకును, ఆపైని విదేశ వస్తువులకు స్థానమునిచ్చవలెనని ప్రకటించిరి. ఇట్టి పద్ధతిని మన ఇండియా ప్రభుత్వము వారు కూడ నవలంబించి కష్టదశలో నున్న వస్త్ర పరిశ్రమకేల సాయము చేయగరాదో తెలియరాకున్నది.

గ్రామ సమాచారములు

కుక్కునూరు

(స్వకీయ విలేఖరి)

శ్రీ దేశోద్ధారక ఆంధ్రభాషా నిలయము

గ్రంధ సహాయము

ఇటీవల పండిత తూమాటి విశ్వనాథ శాస్త్రిగారు, శతావధాని దోమా వెంకటస్వామి గుప్త గారు, హైకోర్టు సబు రిజిష్ట్రారు మ. రా. శ్రీ గోగులపాటి వీరేశలింగం పంతులు బి. ఏ గారు, శ్రీయుత సూర్యదేవర రాఘవయ్య చౌదరీగారు, హాస్యవల్లరీ గ్రంధమాలవారు బ్రహ్మశ్రీ పండిత అకుండి వెంకట శాస్త్రిగారు, అమూల్యములగు తమ గ్రంధ సహాయమొసగి మా ప్రయత్నముల ప్రోత్సహించినందులకు మా కృతజ్ఞతాభివందనముల నర్పించు చున్నారము. ఆంధ్ర పరిశోధక విశ్వ విద్యాలయాధ్యక్షులు సుప్రసిద్ధులగు డాక్టరు బుర్రా శేషగిరిరావు పంతులు ఎం. ఏ. పి. హెచ్ డి గారు, ఈ నిలయ కృషిని ప్రశంసించుచు, తమ యోగమున సదుపదేశంబులచే మా యుత్సాహమును ప్రోత్సహించు చుండెదమని తెలుపుచు తమ గ్రంధ సహాయమును గ్రహించిరి. ఈ సంస్థానాంధ్రులు వీరి సానుభూతిని బడయుటెంతయు సుకృతము. మహాకవి శిరోమణి బ్రహ్మశ్రీ చిదురుల అప్పయ్య శాస్త్రిగారు, తామిటీవల రచించిన శ్రీగార్గ భాగవత గ్రంధమును దయతో నిలయాలంకరింప జేసిరి.

సన్మాన సమావేశము

ఈ సంస్థాన ప్రభుత్వ ప్రధానోద్యోగి ప్రముఖులగు మ. రా. శ్రీ కర సూర్యనారాయణరావు పంతులుగారు, ప్రభుకార్య నిర్వహణ దక్షులై, ఈ గ్రామమునకు విచ్చేసిన సందర్భమున, భాషానిలయ పక్షమున, సభ్యులు గ్రామ ప్రముఖులెల్లరు సమావేశమైన సభలో వారికొక అభినందన పత్రిక సమర్పింపబడెను. వారిమెడలో పూలహారము వేసి గౌరవింపగా సద్భావని స్వీకరించి వారు మా సంస్థానాధీశుల రూప పటమును నిలయమునకు నొసగి మిగుల యుత్సాహమును కల్గించిరి. వీరు భాషా నిలయమునకు పోషకులై, ఇటీవల స్థాపింపబడిన అశ్వారావుపేట శ్రీ సీతారామ నృసింహరామానుజ భాషానిలయమునకు గౌరవాధ్యక్షులై, తమ సాహిత్యాభిమానమును నిరూపించి అనేక విధముల తోడ్పడుచు, ఈ సంస్థానాంధ్రుల యభివృద్ధికి తోడ్పడు చున్నారు. వీరి హితోపదేశముల ప్రకారము అనతి కాలములో ఈ నిలయమునకు స్థల నిర్ణయమేర్పడి, భవన నిర్మాణము జరుగ గలదని యాశించు చున్నారము. మీ యోగ్యులు మా ప్రయత్నముల కెంతయు ప్రోత్సాహ దాయకులయ్యెను. ఈ నాడు లోకల్ ఫండు పాఠశాల విషయములో వారు దీని యభివృద్ధికి తాము శక్తి వంచన లేక తోడ్పడ గలమని తెలిపిరి. వారి గౌరవార్థమై అంత శ్రీ బ్రహ్మశ్రీ కొలచిన రామమూర్తి దాసుగారిచే సీతాకల్యాణ కథ హరికథా కాలక్షేప మొనరింప బడెను.

శ్రీకృష్ణదేవరాయల జన్మదినోత్సవము

ఈ పుష్య బ ౧౦ (౧౩-౯-౩౬. ౧౯-౧-౩౭) గురువారం గోలకొండ పై మహారాయుల జన్మదినోత్సవమును, గత సంవత్సరముకంటె ఎక్కువ ప్రాముఖ్యతతో జరుప యత్నములు జరుగుచున్నవి. ఇందుకు తగిన ప్రముఖుల నాహ్వానించుటకు. ఉపన్యాసము లేర్పాటు చేయుటకు కృషి జరుగుచున్నది.

ఆంధ్రజన సంఘము

ఈ సంఘమువారు సంస్థాన గ్రామాంతరములలో, సభ్యులను చేర్పించుట కెక్కువగ ప్రచారమును సల్పుచున్నారు. కేంద్రసంఘము వారంపిన లఘు పుస్తకములు చాల భాగం విక్రయమగు చున్నవి.

ఉప్పల

(స్వకీయ విలేఖరి)

హరికథా కాలక్షేపము

పుష్య శు|| ౧౧|| మంగళవారము నాడు సాయంత్రము తొమ్మిది గంటలకు బ్ర. శ్రీ. చిప్పగిర్లదాసు కృష్ణయ్య గారిచే శ్రీయుత వెంకటస్వామి ఇన్స్పెక్టరు రెడ్డిగారి భవనమునందు "సీతా కల్యాణము" ను హరికథ వ్రాసు మధురముగా వినిపింప బడియెను. హరిదాసు గారు సుమారు ఇరువది సంవత్సరముల నుండి ఇచ్చట నివాస మేర్పరచుకొనినారు వీరు ఈ ప్రాంతమునకు చిరపరిచితులు. వీరి కథా ధోరణి అసామాన్యమైనది. కాని నాటి నయమున వృద్ధుని నాయుష్యము ఎంతో ప్రశంసనీయముగా లభించి నందున కథను కొంచెం లోటుగా నుండెను. అయినను వీరి ధోరణివల్ల ప్రేక్షకులు హరికథామృతము గ్రోలుచు ఆనందపరవశులై యుండిరి. ఇన్స్పెక్టరుగారు హరికథానంతరము ఫలహార తాంబూలాదులతో ప్రేక్షకులను సత్కరించిరి. సుమారు రాత్రి (౧) గంటకు ప్రేక్షకులు ఇన్స్పెక్టరుగారి గృహమును వీడి తమతమ గృహములకు వెడిరి.

తహసీలు దారుగారి పర్యటనము

హుజూరాబాద తహసీలుదారు సాహెబ్ గారు ఇప్పటికి పర్యటనము విచ్చేయుదురని వారి గుడారములు ఇప్పటికి ఉప్పల స్టేషను సమీపమునందున్న తోటలో వారి గుడారములు వేయబడెను. సుమారు పదియేను దినములవరకు గుడారములు వారి రాకకై నిరీక్షించుచుండియే యుంచబడెను. మన వారు రారని నిశ్చయముగా తెలిసినందున గుడారములు ఎత్తి వేయబడెను. [illegible] సందర్భమున [illegible] బహు జనాక్రోశము.

[illegible]

గత మంగళవారము నాడు [illegible] రెండవ తేదీన రజకు హైదరాబాదు జిల్లాలో [illegible] జిల్లా మజిస్ట్రేటు కౌస్తుభ మౌల్వీ గులాం అహమదు సాహెబ్ గారును, లోకల్ ఫండు, ఖజానా, మొహతెమీమ్ సాహెబ్ గారును హుజూరాబాద తాలూకా తహసీలుదారు సాహెబ్ గారును ఈ గ్రామము మీదుగా పర్యాల వెడలి అచ్చటి తహసీలుదారులగు మౌల్వీ మహమ్మదు జఫరు హుస్సేను సాహెబ్ గారింట విడిదిచేసి తిరిగి సాయంత్రము ౫ గంటలకు స్వస్థానము వెడలిరి. హుజూరాబాదునుండి పర్యాల వరకు మోటారు నడుపవలెనని రోడ్డును మరమ్మతు చేయుటకై అధికారులు వచ్చిరనియు వారి వెంబడి మోటారు సర్వీసు వారును నుండిరనియు జనులు చెప్పుకొనుచున్నారు. ఇదియే నిజమైనచో ఈ జిల్లాయందలి తాలూకాలలోని ప్రధాన స్థలములయందు మోటారు సర్వీసు లేనిలోటు తీరును.

మడికొండ

(స్వకీయవిలేఖరి)

సప్తాహము

ఈ గ్రామము ఓరుగల్లు జిల్లాలో చేరినది. ఖాజీపేట స్టేషనుకు ౩ మైళ్ల దూరమునందున్నది. రంగశాయిపేట కొప్పురముల బ్రహ్మశ్రీ పతాచార్య సురంధురులునగు బ్ర. శ్రీ. గంగు వెంకట రామ నారాయణశాస్త్రిగారిచే పుష్య శు|| ౧|| మొదలు వారమునుండి సప్తాహ మహోత్సవము జరిపించుటకు పురవాసులు నిశ్చయించు కొనిరి. కాని శ్రీయుత గోపాల రెడ్డిగారు కొన్ని ఆటంకములు కలిగించినందున నిర్ణీత దినమున సప్తాహము ఆరంభము అగుటకు వీలు కలుగలేదు. అయినను శ్రీయుత బసవ రాజా రాఘవరెడ్డి మున్నగు ప్రముఖుల సహాయమువలన శ్రీయుత పింగళి వెంకటేశ్వర రావుగారి ప్రయత్నమువలన పుష్య శు|| ౧౩|| గురువారము మొదలు ౨౦|| వరకు సప్తాహ మహోత్సవము జయప్రదముగా జరుపబడినది. ఈ సత్కార్యము జయప్రదముగా నెరవేరుటకు సంతోషదాయకము నిరాటంకముగా ఈ సత్కార్యము కొనసాగుటకు సహాయభూతులైన ప్రముఖులకు ఈ సందర్భమున కృతజ్ఞత ప్రకటించుచున్నారము.

బాలకొండ

(స్వకీయవిలేఖరి)

ఒక నాటకము ఇటీవల గ్రామమునకు వచ్చి యున్నది. మొన్న నాటక సమాజ మేనేజరుకు ఎంతో మహావ్యాధి యను టికెట్టుకొరకు కొట్లాడి మేనేజర్ గారిని పొడిచి వేసినారు. మహాజయముతో నౌకరికి గాయము తగిలినందున వైద్యశాలలో చికిత్స పొందు చున్నాడు! పాపము [illegible] సర్కారు వారు శోధన జేయు చున్నారు!

ఎద్దునెల

[illegible] గ్రామమువారు, ఎద్దు [illegible] సత్రములో విశ్రమించుటకు సిద్ధముగ నున్న [illegible] పై పల్లెకు వెళ్లి అక్కడ [illegible] ఏమి గొప్ప [illegible] చెప్పినాడట! ఎంత [illegible] జమానుని తనవెంబడి తోలుకొని వచ్చి [illegible] ఇచ్చినాక, [illegible] ఎద్దు [illegible] అన్నాడట! ఇది ఎట్టి [illegible] మాట చెప్పితే నాబట్టిపని గ్రహించి [illegible] అన్నాడట! మాటిమాటికి మాటలకు మాటి [illegible] చెప్పట మా కొప్పులాటికి నాంచుకొని యున్నదని చెప్పగ దీని పంచాయతి ప్రేక్షకుల వలె జరుగు చున్నది. ఈ కొప్పులాటలో ఇట్టివారికి పలువ ఎంత ప్రమాదము వాటిల్లు చున్నదో గమనించవలయు గాక!

కరీంనగరము

(స్వంతవిలేఖరి)

ఉపాధ్యాయుల సంఘముయొక్క వార్షికోత్సవము

[illegible]

[illegible]

[illegible]

[illegible]

గోదావరీ వాచనాలయము

(స్వంత విలేఖరి)

[illegible]

[illegible]

[illegible]

పత్రికాప్రచారము

(వి. సూర్యనారాయణశాస్త్రి)

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

REG. No. N. 45. REG. No. M. 21

గోలకొండ పత్రిక

ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను.

సంవత్సరము చందా రు. ౬-౦-౦
అర్ధసంవత్సరము " , ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౮

శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad D